# Press Clippings appeared on 18.12.2016

## Eenadu

### ఈసీఐఎల్‌కు 'ఐఈఐ పురస్కారం'



పురస్కారాన్ని అందుకుంటున్న ఈసీఐఎల్ ఛైర్మన్ దేవాశిస్ దాస్

**ఈనాడు, హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐఎల్)ను ప్రతిష్ఠాత్మక ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా)-ఐఈఐ పారిశ్రామిక ప్రతిభా పురస్కారం వరించింది. మాన్యుఫ్యాక్చరింగ్, ప్రాసెసింగ్ విభాగంలో ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించి అత్యధిక వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించినందుకు ఈ అవార్డును ప్రకటించారు. కోల్‌కతాలో ఈనెల 16న జరిగిన 31వ ఇండియన్ ఇంజినీరింగ్ కాంగ్రెస్ సదస్సులో, ఐఈఐ అధ్యక్షులు హెచ్‌సీఎస్ బెర్రీ నుంచి ఈసీఐఎల్ ఛైర్మన్, ఎండీ దేవాశిస్ దాస్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

## Saakshi

### 'ఈసీఐఎల్'కు ఐఈఐ ఎక్సలెన్స్ అవార్డు



అవార్డును అందుకుంటున్న దేబాశిశ్ దాస్

కుషాయిగూడ: నగరంలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) ప్రతిష్టాత్మక ఇనిస్టిట్యూషన్ ఇంజినీర్ (ఇండియా) ఇండస్ట్రీస్ ఎక్సలెన్స్ (ఐఈఐ) -2016 అవార్డును అందుకున్నట్లు సంస్థ వర్గాలు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నాయి. ఈ మేరకు శుక్రవారం కోల్‌కత్తాలో జరిగిన కార్యక్రమంలో ఈసీఐఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దేబాశిశ్ దాస్ అవార్డును అందుకున్నారని వారు తెలిపారు.

## Namasthey Telangana

### ఈసీఐఎల్‌కు మరో అరుదైన అవార్డు



ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండస్ట్రీ ఎక్సలెంట్ అవార్డును అందుకుంటున్న ఈసీఐఎల్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ దేబాషీష్ దాస్

**చర్లపల్లి:** ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్) సంస్థ మరో అరుదైన అవార్డును సొంతం చేసుకుంది. ఎలక్ట్రానిక్స్ తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తు నూతన ఉత్పత్తులను తయారు చేస్తూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా) ఇండస్ట్రీ ఎక్స్‌లెంట్ అవార్డును ఈసీఐఎల్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ దేబాషీష్ దాస్‌కు అందజేశారు. అసమాన ప్రతిభ, ఎలక్ట్రానిక్ రంగంలో నూతన ఉత్పత్తులను తయారు చేస్తూ దేశ, విదేశాలకు కావాల్సిన ఎలక్ట్రానిక్ వస్తువులను రూపొందించడంతో అవార్డును అందజేసినట్లు ఆధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు కోల్‌కత్తాలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు.

## Andhra Jyothi

### ఇసిఐఎల్‌కు ఎక్సలెన్స్ అవార్డు



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి) : ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) 2016 సంవత్సరానికిగాను ప్రతిష్ఠాత్మక ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఐఇఐ) ఎక్సలెన్స్ అవార్డు గెలుచుకుంది. కోల్‌కతాలో జరిగిన 31వ ఇండియన్ ఇంజనీరింగ్ కాంగ్రెస్‌లో ఇసిఐఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ దేబాశిష్ దాస్ ఈ అవార్డును అందుకున్నారు. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో అణు, రక్షణ, శాస్త్ర, సాంకేతిక, సమాచార విభాగాలకు అవసరమైన ఉత్పత్తులను తయారు చేయటంతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించిందని ఇసిఐఎల్ తెలిపింది.

ంధ్రజ్యోతి Sun, 18 December 2016
epaper.andhrajyothy.com/c/15429591

# Hans India

# IEI Industry Excellence Award for ECIL

OUR BUREAU

**Hyderabad:** Electronics Corporation of India Limited (ECIL) Hyderabad, received the Institution of Engineers (India) Industry Excellence Award' for the year 2016 under Manufacturing and Processing category for demonstrating highest order of business excellence in the field of electronics.

The Chairman and Managing Director of ECIL Debashis Das received the Award during the 31st Indian Engineering Congress which was held on December 16 at Kolkata.

ECIL is a 49-year- old high technology Company in Atomic Energy, Defence, Space, Discovery Sciences, Security, Telecommunications, Information Technology and e-governance sectors.

The IEI Industry Excellence Award is in recognition of the contributions ECIL has made to the country in achieving self-reliance in nuclear and strategic electronics and setting up bench marks in corporate governance and Social Responsibility activities.



*The Chairman and Managing Director of ECIL Debashis Das, receiving 'Institution of Engineers (India) Industry Excellence Award' in Kolkata*